ప్రత్యేక ప్రణాళికతో జిఈఆర్ నమోదు

కలెక్టర్ ఎం.గౌతమి

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, జిఈఆర్) నమోదుకు వందశాతం కార్యాచరణ ప్రణాళిక చేపడతామని కలెక్టర్ ఎం.గౌతమి తెలియజేశారు. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా॥కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫిరెన్స్‌ను శనివారం నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్‌తో వివిధ శాఖల అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 5 నుంచి 18 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరినీ పాఠశాలలో చేర్పించేలా ప్రత్యేక దష్టి సారించామన్నారు. జిఈఆర్ నమోదు వంద శాతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. బాలికల డ్రాపౌట్‌లను తగ్గించి వారిని మళ్లీ పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంత సంకల్పం కింద ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద పరీక్షలకు 100 రోజుల ముందు నుంచి ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన పాఠాలపై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు విస్తత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ త్వరగా పరిష్కరించేలా దష్టి సారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ప్రశాంత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇషాన్ బాషా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, డిఎంహెచ్ఒ డా॥ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, డిఇఒ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుప్పుమంటున్న గంజాయి

◆ గుట్టుగా డ్రగ్స్ ◆ మద్యం మత్తులో జోగుతున్న యువత



ఇటీవల అనంతపురంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎస్పీ అన్బురాజన్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గంజాయి మత్తు గుప్పుగుప్పు మంటుండగా, గుట్టుగా డ్రగ్స్ విక్రయాలు సాగుతున్నాయి. ప్రధానంగా యువత ఈ మత్తులో జోగుతోంది. ఒకప్పుడు జిల్లాలో ఇవి ఉండేవి కాదు. ప్రస్తుతం జిల్లాలో ఇప్పుడు జోరుగా విక్రయాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల రెండు గ్యాంగ్‌లు పోలీసులకు పట్టుబడటం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి ఇదే తరహాలో డ్రగ్స్ కూడా గుట్టుగా విక్రయాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

విశాఖపట్నం టు అనంతపురం

జిల్లాకు ఎంతో దూరంలోనున్న విశాఖపట్నం, పాడేరుల నుంచి అనంతపురం జిల్లాకు ఈ గంజాయి సరఫరా అవుతున్నట్టు పోలీసులు ఇటీవల జరిపిన దాడుల్లో గుర్తించారు. వన్‌టౌన్, ఫోర్త్ పోలీసు స్టేషన్ల పరిధిలో 18 మంది గంజాయి సరఫరాదారులను గుర్తించి పట్టుకున్నారు. వీరి నుంచి 21 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంత పెద్దఎత్తున గంజాయి జిల్లాలో లభించడం ఇదే ప్రథమం కావచ్చు. గతంలో లభించిన కొద్ది కిలోల్లోపే ఉండేది. దీన్ని కొద్ది మంది పూర్తిస్థాయి వ్యాపారంగా మలుచుకుని నిరంతరాయంగా విశాఖపట్నం ప్రాంతం నుంచి తీసుకొచ్చి విక్రయించడమే పనిగా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. జిల్లా మొత్తంగానే ఈ బృందాలు విక్రయాలు సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దీనిపై పోలీసు శాఖ సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే మడకశిర ప్రాంతంలో తాజాగా గంజాయి పంట పెంపాన్ని గుర్తించడం మరింత విస్మయానికి గురిచేస్తోంది. జిల్లాలో పెద్దఎత్తున సాగు చేసిన దాఖలాలు గతంలో చాలా వరకు తక్కువగా ఉండేది. ఇటీవలి కాలంలో చూస్తే ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీని వినియోగం ఏ మేరకు పెరుగుతోందన్న ఆందోళన నెలకొంటోంది.

గుట్టుగా డ్రగ్స్ ?

గుట్టుగా డ్రగ్స్ కూడా జిల్లాలో విక్రయాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఒకటి, రెండు సందర్భాల్లో కిలోకిపైగా హెరాయిన్ జిల్లాలో లభించిన విషయం తెలిసిందే. తాజాగా గంజాయి తరహాలోనే డ్రగ్స్‌కూ విక్రయాల జోరుగా సాగతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా అనంతపురం జిల్లా కేంద్రంగానే ఇవి సాగుతున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇందులో చదువుకుంటున్న యువత వీటిని వినియోగిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

బలవుతున్న యువత ?

మత్తు పదార్థాల వినియోగంలో ప్రధానంగా యువతనే ఉంటున్నారు. వీటికితోడు సెల్యూషన్, వైటనర్, దగ్గు మందులు ఇలాంటివి కూడా వినియోగిస్తున్నారు. వీటిని వాడి వేరొక ప్రపంచంలో ఉన్నట్టు మత్తులో తేలేపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మత్తు పదార్థల కట్టడిపై పోలీసు శాఖ నిఘా పెట్టినప్పటికీ విక్రయాలు గుట్టుగా సాగుతుండటం గమనార్హం.

విలేకరులతో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

టిడిపికి కాలం చెల్లింది.. : విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం

తెలుగుదేశం పార్టీకి కాలం చెల్లిందని, ఆపార్టీలోని కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తమ పార్టీలోకి రావాలని విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం రాయదుర్గంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు అడ్డంగా దొరిగి జైలులో ఉన్నారన్నారు. కేసు నమోదు అయ్యాక విచారణ తర్వాత ఆధారాలతో సిఐడి అధికారులు కోర్టు ముందు ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుతం చంద్రబాబు బెయిల్ కోసం వెంపర్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు, లోకేష్ తమపై ఎన్ని కేసులు ఉన్నా భయం లేదని చెప్పి.. నేడు ఒక్కో కేసు బెయిల్ కోసం కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. మీ మాటలు విని సామాన్యులు అరెస్టు అయ్యి వారి జీవితాలు నాశనం చేసుకోవాలా.. అని ప్రశ్నించారు. ఇకపోతే చంద్రబాబు జైలు నుంచి బయటికి వచ్చేంత వరకూ తాను అన్నం ముట్టనని చెప్పి ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్న కాలవ శ్రీనివాసులు మరుసటి రోజే తనకు ఆరోగ్యం బాగాలేదని పోలీసులను కాళ్లావేళ్లా పడి శిబిరం నుంచి బయటపడ్డాడని ఆరోపించారు. ప్రజలు ఎవరు మంచి చేస్తే వారిని సమర్థించాలని, దోపిడీదారులను కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ఉపేంద్రరెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసులు, శివప్ప, గోవిందు, వలిబాషా, తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో అధిక ఆదాయం

కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మల్లేశ్వరి

కార్యక్రమంలో మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మల్లేశ్వరి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పెరటి కోళ్ల పెంపకంతో రైతులు అధిక ఆదాయం సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మల్లేశ్వరి సూచించారు. శనివారం మండల పరిధిలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయా పొందవచ్చున్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంతోపాటు అనుబంధ విభాగాల్లో కూడా నైపుణ్యం సాధించాలన్నారు. ఇందులో భాగంగా పెరటి కోళ్ల పెంపకం, డైరీ యూనిట్ ఏర్పాటుపై మెళకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ కె.మాధవి మాట్లాడుతూ కోళ్ళ మేత ధర తగ్గించుకోవడం కోసం అందుబాటులో ఉన్న వివిధ చిరుధాన్యాలతో కోళ్ల మేత తయారు చేసుకోవాలన్నారు. కోళ్ళ పెంపకం చేసే రైతులు కొక్కెర తెగులు, నులి పురుగులు సమస్య, ఖనిజ లవణాల లోపాల నుండి కాపాడుకుంటే అధిక ఆదాయం పొందవచ్చున్నారు. నాటు కోళ్ల మాంసం, గుడ్ల ప్రాముఖ్యత, పోషక విలువలను తెలియజేశారు. రైతులందరికీ ఆసీల్ జాతి కోళ్లను (10 సంఖ్య) అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్, పశు వైద్య శాస్త్రవేత్తలతోపాటు 25 మంది రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం : మంత్రి

భూమిపూజ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఈస్టు కోడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33-11కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి మంత్రి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం పేరుతో లబ్ధి చేకూరిందన్నారు. గతంలో టీడీపీ జన్మభూమి కమిటీలు సూచించిన వారికే సంక్షేమ ఫలాలు అందేవన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా జీతాలివ్వరా..?

ఎపిఎస్ఇఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ)లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమని రాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఎస్ఈఏ) రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 26,000 మందికి మూడు నెలలుగా జీతాలు అందలేదన్నారు. ఈనేపథ్యంలో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఇందులో భాగంగానే ఆదోని మండల డీఈఈ కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రమణ కనీసం అద్దె చెల్లించలేక సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. ఉద్యోగులు పోరాటానికి పిలుపునిస్తే ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు విద్యాశాఖ అభివృద్ధి కోసం, నూతన విద్యా విధానం అమల్లో ఉపాధ్యాయులు, అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వం వీడి ఎస్ఎస్ఎలో పనిచేసే ఉద్యోగులందరికీ వెంటనే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

హక్కుల సాధనకు పోరాటాలు

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-తాడిపత్రి

దళితులకు సామాజిక న్యాయం, హక్కుల సాధనకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం తాడిపత్రి కార్యాలయం వద్ద కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించాలరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కెవిపిఎస్ అధ్యయనం చేసి ఆయా సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఉద్యమించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా 18 జీఓలు దళితుల అభ్యున్నతి కోసం ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా దళితుల శ్మశాన స్థలాల సమస్యపై ఉద్యమం చేపట్టిన ఫలితంగా ప్రతి దళిత గ్రామానికీ రెండెకరాల శ్మశాన స్థలంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని 1235 జిఓను సాధించిందన్నారు. వీటితోపాటు అనేక సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపిన ఘనత కెవిపిఎస్‌కు దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇచ్చే నోటీసును రద్దు చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీల సిఫార్సులు అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికీ రెండెకరాల భూమి, రెండుసెంట్ల స్థలం, ప్రతి దళితవాడకీ శ్మశానం స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఐద్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములై దళితులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు జగన్, ఉమాగౌడ్, అంజి, చంద్రకళ, డప్పు కళాకారులు తిరుపాల్, శ్రీరాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఎగురవేస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, నాయకులు

ఏం చేశామో ప్రజలకు వివరించాలి: ఎమ్మెల్యే అనంత

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న యాపిల్ గార్డెన్స్‌లో వైసిపి ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలకు 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంపై వేర్వేరుగా శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించాలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ముఖ్యమంత్రులు పని చేసిపా జగన్ చేసిన మంచి పనులు ఎవరూ చేయలేరన్నారు. జగన్ ప్రభుత్వంలో మాత్రమే వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవకులుగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏకంగా రూ.3.38 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలకు చేసిన మంచిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు చింతా సోమశేఖరరెడ్డి, లక్ష్మన్న, చింతకుంట మధు, రమణారెడ్డి, ఫయాజ్, సైఫుల్లాబేగ్, కాగజ్‌ఘర్ రిజ్వాన్, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్లు శేఖర్‌బాబు, ఎం,దేవి, బోయ సుమతి, సాకే చంద్రలేఖ, నరసింహులు, కార్పొరేటర్లు మునిశేఖర్, లాలు, శ్రీనివాసులు, లావణ్య, లీలావతి, సోని రమణ, ముంతాజ్‌బేగం, సుజాత, అబూసాలెహా, రామాంజినమ్మ, లక్ష్మి దేవి, మల్లికార్జున, సంపంగి రామాంజినేయులు, మీనాక్షి, ఓబిరెడ్డి, గౌస్‌బేగ్, ఖాజా, రమేష్‌గౌడ్, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, హుస్సేన్‌పీరా, రాధాకృష్ణ, కృష్ణవేణి, వాసగిరి నాగ్, సాకే కుళ్లాయిస్వామి, అనంత చంద్రారెడ్డి, బాకే హబీబుల్లా, పెన్నోబులేసు, సుజాతారెడ్డి, రాధాయాదవ్, వైసీపీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

'గూగూడు' అభివృద్ధికి చర్యలు : ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల : మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ అభివృద్ధి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గూగూడులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూగూడు కుళ్లాయిస్వామి భక్తుల కలలకు వాస్తవ రూపం చేయడానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గానికి ఎందరో ఎమ్మెల్యేలు వచ్చినా గూగూడు అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సిఎం జగనన్న సహకారంతో గూగూడు అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా దాదాపు రూ.4 కోట్లతో అంచనాలు వేస్తూ ప్రజలు, కుళ్లాయిస్వామి భక్తులకు సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నిధులతో అన్నదాన సత్రం, కళ్యాణ మండపం, రోడ్డు విస్తరణ, భక్తులకు స్నానపు కొలను ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ ప్రదేశం, కళ్యాణ కట్టను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఇఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, కుళ్లాయిస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, సర్వేయర్ బ్రహ్మానంద, గూగూడు సర్పంచి రమణకుమారి, శివయ్య, ఆలయ కార్య నిర్వహణాధికారిణి శోభ, ఎంపీటీసీ రాజారెడ్డి, నాయకులు భాస్కర్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నివ్వెరపాటు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రజా సమస్యలపై స్పందించే గొంతుకల పట్ల పాలకులు వ్యవహరిస్తున్న తీరు అందరినీ నివ్వెరపాటుకు గురిచేస్తోంది. సమస్యలపై పోరాటం సాగిస్తున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలను విధిస్తోంది. ప్రజలను బయటకు కదలనివ్వకుండా చేసే ప్రయత్నాలు చేస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీలు వారి సమస్యలపై అమరావతిలో నిరసన తెలిపేందుకు పిలుపునిస్తే ముందు రోజే పోలీసులు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వెల్లకుండా ఉండేందుకు ఇళ్ల వద్దకు చేరుకున్నారు. వెళ్లేందుకు వీల్లేదంటూ నాయకుల ఇళ్ల వద్దనే రాత్రి నుంచి కూర్చొండిపోయారు. ప్రతిపక్ష నాయకుడి అరెస్టుకు వ్యతిరేకంగా టిడిపి నాయకులు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నిరసనలు తెలుపుతున్న నాయకులపైనా కేసుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇదిలాగున్న నేపథ్యంలో కేంద్ర నిఘా సంస్థలు ఈ వారంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొంత మంది నాయకుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం పెద్ద చర్చనీయాంశం అవుతోంది. అందులోనూ అనంతపురం నగరంలోని మానవ హక్కుల వేదిక నాయకులు ఇద్దరు ఇళ్లలో సోదాలు జరుపడం జిల్లావాసులను విస్మయానికి గురిచేస్తోంది. కొన్ని దశబ్దాలుగా ఆ ఇద్దరు నాయకులు మానవ హక్కుల కోసం, ప్రజాస్వామిక విధానాలను ఆకాంక్షించే నాయకులుగా ఉన్నారు. ఎనాడూ వారు రహస్య కార్యకలాపాలకు పాల్పడినట్టు దాఖలాలు కూడా లేవు. అటువంటి నాయకుల ఇళ్లలో సోదాలు చేసి మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు తీసుకెళ్లడం నగరవాసులను విస్మయానికి, నివ్వెరపాటుకు గురిచేస్తున్నాయి. దీనిపై కొంత వరకు నిరసనలు వ్యక్తమయ్యాయి. పాలకులు మాత్రం ఈ అంశాలు వేటిని పట్టించుకుంటున్న దాఖలాల్లేవు. తాము అనుకున్నది సాధించుకోవడానికి, విపక్ష గొంతుకుల వినపడకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఈ వారంలో సాగునీటిపై ఉన్న కాస్త ఆశలూ ఆవిరయ్యాయి. తుంగభద్ర నుంచి కొంత వరకైనా సాగునీరొచ్చి ఆయకట్టుకు పండుతుందని రైతులు ఆశించారు. కాని గురువారం నాడు తుంగభద్ర డ్యామ్‌లో జరిగిన బోర్డు సమావేశంలో ఈ ఆశలపైనా నీళ్లు జల్లారు. ముందుగా అనుకున్న ప్రకారం 26 టిఎంసిలు కాకుండా 16 టిఎంసిలకే కేటాయింపులు కుదించబడ్డాయి. దీంతో రాబోయే రోజుల్లో జిల్లాలో సాగు,తాగునీటి కష్టాలు మొదలయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆగస్టు మాసం వరకు నెలకొన్న వర్షాభావంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. కాని ప్రభుత్వం ఇప్పటికీ కరువు మండలాల ప్రకటన చేయలేదు. సెప్టెంబర్, ఆఖరులో పడిన వర్షాలతో సాధారణ వర్షపాతం పడినట్టుగా చూపించే ప్రయత్నంలో నున్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ఆగస్టు ఆఖరు వరకు తీవ్ర వర్షాభావంతో జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయింది. దీనిపై ప్రభుత్వం ఏ రకమైన ప్రకటనా చేయలేదు. నష్టపోయిన రైతులను ఏ విధంగా ఆదుకుంటామన్న ధీమాను కూడా ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. అంతేకాకుండా వచ్చే సాగు,తాగునీటి కష్టాలను అధిగమించే ప్రణాళికను ప్రభుత్వం రూపొందించే చర్యలేవీ చేపట్టలేదు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనేకమార్లు జిల్లా పర్యటన జరిపినా కరువు పరిస్థితులపై సమీక్ష జరిపిన దాఖలాల్లేవు. రాజకీయపరమైన అంశాలపైనే ఆయన ఎక్కువగా దృష్టి సారించి వెళ్లిపోతుండటం గమనార్హం. ఇప్పటికైనా పాలకులు కరువు పరిస్థితులపై దృష్టి సారించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

బీడీ కార్మికులకు ఇంటి పట్టాలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని వైసిపి కార్యాలయంలో బీడీ కార్మికులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు జగనన్న కాలనీల్లో అర్హత కలిగిన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఓబులేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కసాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పప్పుశనగ విత్తన పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు కురవనప్పటికీ రైతు వెన్నుచూపక మరీ రబీ సీజన్ సాగుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తక్కువ ధరకే పప్పుశనగ విత్తనంతోపాటు, ఎరువులు అందించేందుకు సిఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాయల్ అనిత, ఎంపిటిసి జ్యోతి, అధికారులు కె.స్వాతి, భార్గవ్, నాగరాజు, నాయకులు రాయల్ సుధాకర్, సోమిరెడ్డి, తిక్కస్వామి, గంతుల రామాంజనేయులు, మనోహర్, రైతులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : రబీలో అధికంగా సాగు చేసే పప్పుశనగ పంటకు సంబంధించి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ విత్తన పప్పుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. శనివారం మండలంలోని చిన్న పొడమల ఆర్‌బి కేంద్రంలోని రాయితీ విత్తన పప్పు సెనగ పంపిణీ నీ శనివారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... మండల వ్యాప్తంగా అన్ని ఆర్బికే కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు కావలసిన అన్ని సదుపాయాలను ఎప్పటికప్పుడు సమకూర్చుతుందని ఈ అవకాశాన్ని రైతులు ఆయా ఆర్బికే కేంద్రాల్లో నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైసిపి నాయకులు రామేశ్వర్ రెడ్డి, పల్లె నాగేశ్వర్ రెడ్డి వ్యవసాయ అధికారులు చంగల్ రాయుడు, మహిత కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు రాకెట్ల, అమిద్యాల రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విత్తన పప్పుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీలో అత్యధికంగా సాగవుతున్న పప్పుశనగకు సంబంధించి 40 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఆయా ఆర్‌బీకే కేంద్రాల వద్ద రైతులకు సరిపడ విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అమృతరాజ్, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రిస్వామి, ఎంపిటిసి వన్నూరుసాబ్, ఆత్మా డిడిఎ మద్దిలేటి, సర్పంచి శివమ్మ, ఎంపిపి చందా చంద్రమ్మ, జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, మండల వ్యవసాయాధికారి శుభకర్, వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, మండల పార్టీ సమన్వయకర్త ఓబన్న, కమ్మ, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, జోగి వెంకటేష్, పెన్నఅహోబిలం మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ వెంకటేష్, మోపిడీ, అమిద్యాల సర్పంచిలు సిద్దార్థ్, శ్రీరాములు, సెక్రటరీ మహేష్, రైతు భరోసా సిబ్బంది రామ్మూర్తి, మీనాక్షి, వైసిపి నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విత్తన పప్పుశనగ పంపిణీలో నాయకులు

గుంతకల్లు మండలం కసాపురంలో రైతులకు విత్తన పప్పుశనగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

నేరాలు ఘోరాలు

ప్రేమజంట కథ విషాదాంతం...

ఆత్మహత్యకు యత్నించిన ప్రియుడూ మృతి

లోకేశ్వరరెడ్డి, లేఖ (పాతచిత్రం)

పెద్దవడుగూరు : మండలంలోని కిష్టిపాడుకు గ్రామానికి చెందిన ప్రేమజంట ఆత్మహత్య కేసులో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రియుడు కూడా శనివారం మృతిచెందాడు. వేర్వేరు కులాలు కావడంతో పెళ్లికి పెద్దలు నిరాకరించడంతో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో శుక్రవారమే ప్రియురాలు లేఖ మృతిచెందింది. ప్రేమికుడు లోకేశ్వరరెడ్డి (31) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... కిష్టిపాడుకు చెందిన లోకేశ్వరరెడ్డి, లేఖ ఒకరినొకరు ప్రేమించుకున్నారు. లేఖ గుంటూరులో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనేపథ్యంలో వీరి ప్రేమ వ్యవహారం పెద్దలకు తెలిసి పెళ్లికి అంగీకరించలేదు. దీంతో ఇంటి నుంచి పారిపోయి ఓ ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. ఈనేపథ్యంలో లేఖ వయస్సు తక్కువగా ఉండటంతో పెళ్లి చేసుకుంటే కేసులు అవుతాయని భయాందోళన చెంది జాతీయ రహదారిలో ఈనెల 1న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని వివరించారు. వెంటనే సిఐ శంకర్‌రెడ్డికి ఇద్దరినీ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లేఖ(17) శుక్రవారం, లోకేశ్వరరెడ్డి (31) శనివారం మృతిచెందాడు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

పెద్దవడుగూరు : మండలంలోని కిష్టిపాడుతోపాటు పలు గ్రామాల్లో ద్విచక్రవాహనాలను దొంగలించిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ శంకరరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గుత్తి మండలం తొండపాడుకు చెందిన డేగ హరి, కృష్ణ, పిక్కిలి సుధాకర్, కట్టుబడి దివాకర్, నంద్యాలకు పట్టణానికి చెందిన సానే చంద్ర కలిసి ఆరు ద్విచక్ర వాహనాలను దొంగలించారు. బాధితుల ఫిర్యాదు చేయడంతో తాడిపత్రి డిఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్ట గేట్స్ కళాశాల సమీపంలో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ పంపినట్లు తెలిపారు.

సెబ్ పోలీసుల దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సెబ్ పోలీసులు శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ పర్యవేక్షణలో రాయదుర్గం, కణేకల్లు, కళ్యాణదుర్గం సెబ్ పోలీసు స్టేషన్ల పరిధిలో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం, డొనేకల్లు చెక్‌పోస్ట్ బృందాలు దాడులు నిర్వహించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుంచి 1675 టెట్రా పాకెట్లు, కారు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుత్తి సెబ్ స్టేషన్ పరిధిలో డీపీఎల్ కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేసి 8 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. బుక్కరాయసముద్రం సెబ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి ఒకరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

శాంతిభద్రతలకు సహకరించాలి : డీఎస్పీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసులు కోరారు. శనివారం మండలంలోని కొల్లగానహళ్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు చిన్న చిన్న ఘటనలకు ఘర్షణలకు వెళ్లకుండా సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు శాంతి, సంతోషాలతో వారికున్న భూముల్లో పంటలు పండించుకుంటూ ప్రశాంతంగా జీవించాలన్నారు. అంతేగానీ గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, పోలీసులు పాల్గొన్నారు.

తక్కువ ధరకే పురుగు మందులు, ఎరువులు

ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-నార్పల

భూ జననీ ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నాఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన దుకాణంలో బయటి మార్కెట్ కంటే తక్కువ ధరకే ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందించనున్నట్లు ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన భూజననీ ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నాఫెడ్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాన్ని సాంబ శివారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సమకూర్చుకునే దిశగా రైతులు ఆలోచించాలన్నారు. ఈనేపథ్యంలో భూజననీ ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నాఫెడ్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణంలో బయట మార్కెట్ కంటే తక్కువ ధరలతో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూతలేరు వంతెన పనులు పరిశీలన

మండల కేంద్రంలోని కూతలేరు వంతెన నిర్మాణ పనులను ఆలూరు సాంబశివారెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన నిర్మాణం ఆలస్యం కావడానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలన్నీ తొలగిపోయాయని సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఐఎంఎస్ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపిపి నాగేశ్వరావు, వైసిపి అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, కమిటీ సభ్యులు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న సాంబశివారెడ్డి

సమిష్టి కృషితోనే ర్యాగింగ్ నిర్మూలన

సీనియర్ సివిల్ జడ్జి దీన

ప్రజాశక్తి-అనంతపురం

సమిష్టి కృషితోనే ర్యాగింగ్ నిర్మూలన సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి దీన పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సెంట్రల్ హాల్‌లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కులం, మతం పేర్లతోగానీ, ధనిక, పేద భావం, చూపులు, చేష్టలతో ఒక మనిషిని బాధ పెడితే ర్యాగింగ్ కింద పరిగణిస్తారన్నారు. ఆయా వాటిపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాకాకుండా రాగింగ్‌కి పాల్పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ కేసులు నమోదు కాకపోవడం సంతోషకరమన్నారు. ఎందుకుంటే ఇక్కడ ప్రిన్సిపాల్, యాంటీ ర్యాగింగ్ కమిటీ తీసుకున్న కఠిన నిర్ణయాలు మరో కారణమన్నారు. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ కె.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్లు డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి, శారోన్ సోనియా, బిఆర్.శ్యాంప్రసాద్, ప్రొఫెసర్లు శంషాద్‌బేగం, సంధ్య, దుర్గ, శంకర్, సరళ, ఉమామహేశ్వరరావు, శాంతిరెడ్డి, శివశంకర్‌నాయక్, మీనుగ శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి దీన

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్

ప్రజాశక్తి-శింగనమల

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను దిగజార్చి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రాథమిక విద్యను చిన్నాభిన్నం చేస్తోందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలు తెరిచి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండా పాత పుస్తకాలు ఇవ్వమని సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి ప్రకటన చేయడం సిగ్గు చేటన్నారు. ఈనేపథ్యంలో ఆయా సమస్యల పరిష్కారానికి పోరాటలు చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. అనంతరం కళాశాల కమిటీ కార్యదర్శిగా బాబునాయక్, అధ్యక్షులుగా కిరణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, కిరణ్, బాబునాయక్, వినోద్‌కుమార్‌నాయక్, కార్తీక్ నాయక్, ధనుష్, సుదీర్, వంశీ, అశోక్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ ఇవ్వాలి

ఖజానా శాఖ డిడికి పెన్షనర్స్ సంఘం నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురంలో ఆందోళన చేస్తున్న పెన్షనర్లు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.పెద్దన్నగౌడ్, శీలా జయరామప్ప డిమాండ్ చేశారు. శనివారం పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా శాఖ డిడి కార్యాలయం, అనంతపురం ఉప ఖజానా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా శనివారం నాటికి కేవలం 30 శాతం నుంచి 40 శాతం వరకు మాత్రమే పెన్షన్స్ మొత్త ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. నగర ఎస్టీఓ పరిధిలో 5 వేల మందికి ఇంత వరకూ ఒక్క పెన్షన్ జమ కాలేదన్నారు. సమస్యలు గుర్తించి ప్రతి నెల 1, 2 తేదీల్లో పెన్షన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖజానా శాఖ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా కోశాధికారి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, సహాధ్యక్షులు కలందర్ భాష, ఉపాధ్యక్షులు జె.మహమ్మద్, సి.నారాయణ, రమేష్ కుమార్, రఘురాం దయాల్, సంయుక్త కార్యదర్శి యూ.చంద్రశేఖర్ రెడ్డి, క్రిష్టప్ప, రాజు, పుల్లప్ప, జయరాం తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌ను వెంటనే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు నెలనెలా వచ్చే పెన్షన్ మాత్రమే ఆధారమన్నారు. అది కూడా ప్రతినెలా సరైన సమయంలో అందకపోవడంతో వివిధ జబ్బులతో బాధపడుతున్న వారికి మందులు, మాత్రలు కొనడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. కావున ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

'శ్రీ చైతన్య'లో వైద్య అవగాహన సదస్సు

అనంతపురం : స్థానిక హౌసింగ్ బోర్డులోని శ్రీచైతన్య బాలికల రెసిడెన్సియల్ విద్యాసంస్థలో శనివారం వైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యనిపుణులు డాక్టర్ వెంకట కార్తీక్, సంధ్య, ప్రిన్సిపాల్ సమీనఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారాయణ, సి.ఇన్‌ఛార్జి చంద్రమోహన్, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగభూషణం పాల్గొన్నారు.

అభ్యుదయ, ఆదర్శ రైతులకు సన్మానం

ఉరవకొండ : అభ్యుదయ ఆదర్శ భావాలున్న రైతులను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఇందులో భాగంగా కె.1812 కదిరి లేపాక్షి వేరుశనగ సాగు చేస్తున్న ఆమిదాల గ్రామానికి చెందిన వంకలో ఎర్రిస్వామి, మోపిడి గ్రామానికి చెందిన గొర్ల ప్రకాష్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్, సురేంద్ర పాల్గొన్నారు.

రజకుల అభ్యున్నతికి కృషి

గుత్తి : మండలంలోని రజకుల అభ్యున్నతికి కృషి చేస్తానని రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడు టి.సురేష్‌బాబు తెలిపారు. రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడిగా టి.సురేష్ బాబును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎన్.సి.నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి రంగనాథ్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టి.సురేష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందజేస్తున్న సంక్షేమ ఫలాలను రజకులకు అందేలా బాధ్యత వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ జిల్లా కార్యదర్శి బళ్లారి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి హరిబాబు, మండల కార్యదర్శి జి.ఆదినారాయణ, పట్టణ అధ్యక్షుడు జి.రామాంజినేయులు పాల్గొన్నారు.

కార్మికులకు పనిముట్లు పంపిణీ

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం పాత కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శనివారం పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళుశిల్ప, శానిటరీ ఇన్స్‌పెక్టర్ జగదీష్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, వైసిపి వార్డు ఇన్‌ఛార్జి పోరాళు శివ, శ్రీరామిరెడ్డి, ఇస్మాయిల్, సచివాలయ సిబ్బంది, మేస్త్రీలు పాల్గొన్నారు.

9న డయల్ యువర్ డిఎం

రాయదుర్గం : రాయదుర్గం డిపో పరిధిలోని ఏపీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలపై ఈనెల 9న సోమవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ సురేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. ప్రయాణికులు ఎవరైనా 99592 25863 నెంబర్‌కు ఫోన్ చేసి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

టీడీపీ నాయకుడి ఇంట్లో సోదాలు

ఇంట్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం : మండల పరిధిలోని గోళ్ల గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు ఇంట్లో పోలీసులు శనివారం సోదాలు నిర్వహించారు. గోళ్ల ఫ్యాక్షన్ గ్రామం కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా టీడీపీ మండల కన్వీనర్ ఇంట్లో సోదాలు నిర్వహించడం నియోజకర్గంలో చర్చనీయంశంగా మారింది.

In the court of the prl.District Judge, Ananthapuramu, Criminal Revision Petition No:42/2023

Between:
State Bank of india, JNTU Branch, Ananthapuramu, Rep by its Branch Manager, **...Petitioner**
and
The Station House Officer 1 Town Police Station, Ananthapuramu and others **...Respondants**

Notice to Respondant No:2,3,4 and 5
R2:Anil Kumar Panwar S/o Jaipal Singh Panwar, H.No:11, Defence Enclave, Bandshi, Gurugav District,
R3:Deva Narayana Gujav S/o Krishna Lal, Aksharadam, Sanjay Nagar, Lakshmipura Village, Rajastan State,
R4:Kevad Kamal @ Kadu S/o Konhaiah Lal Kevadanka, Rajastan State,
R5:Kevad om Prakash @ Chotu S/o Kevadanka, Rajastan State,

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 20/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
చిలమకూరి శ్రీనివాసులు,
వాదిపరం వకీలు, అనంతపురం సెల్:9490122008

In the court of the prl.Junior Civil Judge,Ananthapuramu O.S. No: 545/2020

Between:
State Bank of india, Rep by its Branch Manager, Kalluru Branch **...plaintiff**
and
Konduri Nageswari **...Defendant**

Notice to Defendant.
Konduri Nageswari W/o Muni Reddy, R/of Tarimala Village, Singanamala Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 15/11/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
చిలమకూరి శ్రీనివాసులు,
వాదిపరం వకీలు, అనంతపురం సెల్:9490122008

In the court of the prl.Junior Civil Judge,Ananthapuramu O.S. No: 246/2020

Between:
Talanki Sankaraiah **...plaintiff**
and
Varanasi Anjaneyulu **...Defendant**

Notice to Defendant.
To,
Varanasi Anjaneyulu S/o V.Chowdaiah, Account Officer, M.P.D.O Office Ramagiri Mandal, Present Addree D.No:28-2-33, Venkateswara Nagar .Buddappa Nagar, Ananthapuramu City.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 21/11/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
యమ్.వేణుగోపాల్,
అడ్వకేటు, అనంతపురం సెల్:9440196006

In the court of the prl.Junior Civil Judge,Dharmavaram O.S. No: 161/2021

Between:
Kanuthuru Nabi Rasool **...plaintiff**
and
Kanuthuru Khathunamma @ Dudekula Khathunamma and others **...Defendant**

Notice to Defendant No: D2 and D4
D2:Kanuthuru Habeeb @ K.Hussain S/o Late K.Pedda Rasool, R/of D.No:6-4-238, Maruthi Nagar, 2nd Cross, Ananthapuramu Town.
D4:Kanuthuru Fathimabee, D/o Late K.Pedda Sasool, D.No:3/84, B.C.Colony, Narasampalli Village, Kanaganapalli Mandal.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 30/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వి.జె.రవికుమార్, ఎల్.మధు
అడ్వకేట్స్, అనంతపురం
డి.అబ్దుల్ సాబ్, అడ్వకేట్, ధర్మవరం

In the court of the IIIrd Addl.Junior Civil Judge, (Excise Court) Ananthapuramu O.S. No:1575/2022

Between:
State Bank of india, RASMECC, Ananthapuramu **...plaintiff**
and
1.B.Hemalatha,
2.B.Sudhakar Reddy **...Defendants**

Notice to Defendant No: 1 and 2
D1:B.Hemalatha W/o B.Sudhakar Reddy, Prop Krishna Sai Super Market, D.No:6-2-145, Kovur Nagar, Ananthapuramu,
D2:B.Sudhakar Reddy S/o B.Narasimha Reddy, R/of D.No:6-2-145, Kovur Nagar, Ananthapuramu,

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 30/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్,
అడ్వకేటు, అనంతపురం సెల్:9440204098

In the court of the IIIrd Addl.Junior Civil Judge, (Excise Court) Ananthapuramu O.S. No:884/2018

Between:
1.Venkatalakshmamma,
2.Nagendramma **...plaintiffs**
and
V.Venkataramudu and others **...Defendants**

Notice to Defendant No: 3 and 4
D3:V.Bhaskar S/o Late Chalapathi
D4:C.Sunitha W/o Late Ravi D/o Late Chalapathi Both are R/at Back Side to Sivalayam Street, Auditors Colony, Prasannayapalli Village, Rapthadu Mandal, Ananthapuramu Dist

పై నెంబరు దావాలో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 13/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్,
అడ్వకేటు, అనంతపురం సెల్:9440204098

In the court of the IIIrd Addl.Junior Civil Judge, (Excise Court) Ananthapuramu I.A. No:76/2018 in O.S. No:884/2018

Between:
1.Venkatalakshmamma,
2.Nagendramma **...petitioners/plaintiffs**
and
V.Venkataramudu and others **...Respondants/Defendants**

Notice to Respondant No: 3 and 4
R3:V.Bhaskar S/o Late Chalapathi
R4:C.Sunitha W/o Late Ravi D/o Late Chalapathi Both are R/at Back Side to Sivalayam Street, Auditors Colony, Prasannayapalli Village, Rapthadu Mandal, Ananthapuramu Dist

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 13/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్,
అడ్వకేటు, అనంతపురం సెల్:9440204098

In the court of the Junior Civil Judge,Gooty O.S. No: 173/2021

Between:
A.Marenna **...plaintiff**
and
Kallamadi Chandra Sekhar Babu @ K.Chandra Sekhar Babu **...Defendant**

Notice to Defendant.
To,
Kallamadi Chandra Sekhar Babu @ K.Chandra Sekhar Babu S/o Kallamadi Chenna Kesavulu @ K.Chenna Kesavulu, R/of Nagasamudram Village, Guntakal Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ
వాదిపరం వకీలు, అనంతపురం సెల్:9885896307.

In the court of the Junior Civil Judge,Gooty O.S. No: 166/2020

Between:
Shaik Nissa Ahamed **...plaintiff**
and
Shaik Shabana **...Defendant**

Notice to Defendant.
To,
Shaik Shabana D/o Shaik Yusuff W/o Shaik Nissa Ahamed, R/of D.No:6-218, Azad Nagar, Ananthapuramu Town.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 21/11/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ
వాదిపరం వకీలు, అనంతపురం సెల్:9885896307.

In the court of the Hon'ble prl.Senior Civil Judge, Ananthapuramu I.A. No:249/2023 I.A. No:21/2019 in O.S. No:413/2010

Between:
K.Prathibha Bharathi and others **...petitioners/plaintiffs**
and
K.Chenna Mallappa and others **...Respondants/Defendants**

Notice to Respondant No: 6,7and 8
R6:Kuruba Lakshmi W/o Late K.Veeresh
R7:Kuruba Krishna Sai S/o Late K.Veeresh
R8:Kuruba Viswanath S/o Late K.Veeresh
All are R/at D.No:14-1-110, Dandu Basappa Veedhi, Rayadurgam.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 18/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
డి.శ్యాంసుందర్, కె.మోహన్‌రావ్
అడ్వకేట్స్, అనంతపురం సెల్:9440258700

In the court of the Hon'ble prl.Senior Civil Judge, Ananthapuramu I.A. No:250/2023 I.A. No:21/2019 in O.S. No:413/2010

Between:
K.Prathibha Bharathi and others **...petitioners/plaintiffs**
and
K.Chenna Mallappa and others **...Respondants/Defendants**

Notice to Respondant No: 6,7and 8
R6:Kuruba Lakshmi W/o Late K.Veeresh
R7:Kuruba Krishna Sai S/o Late K.Veeresh
R8:Kuruba Viswanath S/o Late K.Veeresh
All are R/at D.No:14-1-110, Dandu Basappa Veedhi, Rayadurgam.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 18/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
డి.శ్యాంసుందర్, కె.మోహన్‌రావ్
అడ్వకేట్స్, అనంతపురం సెల్:9440258700

In the court of the Hon'ble prl.Senior Civil Judge, Ananthapuramu I.A. No:248/2023 I.A. No:21/2019 in O.S. No:413/2010

Between:
K.Prathibha Bharathi and others **...petitioners/plaintiffs**
and
K.Chenna Mallappa and others **...Respondants/Defendants**

Notice to Respondant No: 6,7and 8
R6:Kuruba Lakshmi W/o Late K.Veeresh
R7:Kuruba Krishna Sai S/o Late K.Veeresh
R8:Kuruba Viswanath S/o Late K.Veeresh
All are R/at D.No:14-1-110, Dandu Basappa Veedhi, Rayadurgam.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 18/10/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
డి.శ్యాంసుందర్, కె.మోహన్‌రావ్
అడ్వకేట్స్, అనంతపురం సెల్:9440258700

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు విశేష స్పందన

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని నాయక్‌నగర్‌లో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు కాఫుజ్ గర్ రిజ్వాన్, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, సాకే చంద్ర, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని గడేకల్ గ్రామ సచివాలయం-2లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ముందుగా అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. తర్వాత పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ ఈరమ్మ, ఇఒఆర్‌డి సత్యబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, ఎంపిటిసి ఓబులేష్, వైద్యాధికారులు శ్రీకాంత్, శ్రీధర్, రాజేష్, మజాద్ షరీఫ్, ఎఎన్‌ఎం సుగుణ, శివరామకృష్ణ, తిరుపాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, వైసిపి నాయకులు కారణం భీమ్‌రెడ్డి, హంపయ్య, ప్రసాద్, ఉమాశంకర్, అశోక్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, శివారెడ్డి, ధనుంజయరెడ్డి, మాల్యం ఎర్రన్న, చిన్నతిక్కన్న, కోనప్ప గారి జయరాముడు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, తదితరులు సందర్శించి వైద్యసిబ్బంది, ప్రజల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి, డాక్టర్ అజార్‌ఖాన్, కౌన్సిలర్ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల మండలం కేశేపల్లిలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

నార్పల : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ముంగిటికీ ఉచితంగా మెరుగైన వైద్యం తీసుకొచ్చిందని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేశేపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి రోగికీ ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి 102 రకాల మంచి మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : సిఎం జగన్ నూతనంగా తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల ప్రజలు సురక్షితంగా ఉంటారని ఓబుళాపురం సర్పంచి రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సారథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏ కార్యక్రమం నిర్వహించినా విజయవంతం కావడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడుగా సిఎం జగన్ పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు. అనంతరం ఓబులాపురం, మైనాపురం, మైనాపురం తండా గ్రామాల్లో 300 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఎంపిటిసి చక్రవర్తి, ఎంపిడిఒ వెంకటరమణప్ప, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీల, ఎంపిడిఒ నిర్మలాకుమారి, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఇఒఆర్‌డి మురళీకృష్ణ, సర్పంచి సుభాషిణి, నాయకులు ఆకులేడు రామాచంద్రారెడ్డి, మండల కన్వీనర్ పట్నం నగేష్, మల్లెల రామాంజినేయులు, ఎంపిటిసి మొరార్జీ, చెన్నకేశవులు, ఎన్‌వి.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం నాయక్‌నగర్‌లో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

పుట్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి పిదప సువర్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మడుగుపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంగా సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుర్రమ్మ, వైసిపి నాయకులు మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ యోగానందరెడ్డి, డాక్టర్ శ్రీవాణి, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

నార్పల : మండల పరిధిలోని కేసేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు 200 మందికిపైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, రవిశంకర్, మహేంద్ర, అమర్, మహేష్, ప్రసాద్, అనన్య, ఎంపిహెచ్‌ఒ మల్లికార్జున, ఎంపిహెచ్‌ఎస్ శ్రీరాములు, సూపర్‌వైజర్ అక్కులప్ప, సిహెచ్‌ఓ బాలాజీ, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి గుప్పిట్లో నలుగుతున్న న్యాయం

టిడిపి దీక్షల్లో మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గంలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

కరుడుగట్టిన ఆర్థిక నేరస్థుడైన సిఎం జగన్ తన అధికార బలంతో వ్యవస్థలను ప్రభావితం చేస్తూ పదేళ్లుగా కోర్టులను బురిడీ కొట్టిస్తూ రాష్ట్రాన్ని భయం గుప్పిట్లో నడుపుతున్నాడని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రెడ్డి, లింగాయత సామాజిక వర్గాలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంతకుముందు టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపులేటి నాగరాజు, హనుమంతురెడ్డి, బలరామిరెడ్డి, లాలెప్ప, మాజీ జడ్పిటిసి విజయ్‌కుమార్, మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, మరియప్ప, శరభనగౌడ్, వీరేశ్, యువరాజ్, రాజశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, వెంకటేశులు, వెంకటరెడ్డి, అశోక్‌గౌడ్, వన్నా రెడ్డి, రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాదులంతా కలిసి రావాలని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి అర్బన్ నియోజకవర్గం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 24వ రోజుకు చేరుకున్నాయి. అనంతపురం లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు విజయ్ కుమార్, ప్రసాద్, దాసరి శ్రీధర్, సంజీవయ్య, కరిబసప్ప, తిరుపతి నాయుడు, గాజుల ఆదెన్న, లేపాక్షి నాయుడు బుడాన్, నరసింహులు, ప్రసాద్, శైలజ, శ్రీదేవి, చెన్నప్ప తదితరులు దీక్ష చేశారు. కాగా చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణులు జలదీక్ష చేశారు. శనివారం గంగానగర్ హెచ్.ఎల్.సి కెనాల్‌లో చేపట్టిన జలదీక్షలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ నటేష్ చౌదరి, రాజారావు, రాష్ట్ర కార్యదర్శులు బుల్లే శివ బాల, దేవళ్ల మురళి, నారాయణ స్వామి యాదవ్, బెస్త షణ్ముఖ, బోయపాటి బాలప్ప, గోపాల్ గౌడ్, టైలర్ శీన సరిపూటి శ్రీకాంత్, శిరీశాల రాంబాబు తదితరులు ఉన్నారు. అలాగే రాత్రి 7 గంటలకు ఇళ్లలో విద్యుత్ దీపాలు ఆర్పి కొవ్వొతులు వెలిగించి నిరసన తెలిపారు.

అనంతపురం : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి నాయకులు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 45వ డివిజన్‌లో టిడిపి డివిజన్ అధ్యక్షులు వడ్డే పుల్లన్న ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ బాబును రిమాండ్‌కు తరలించడం రాజకీయ కక్ష అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే పద్ధతుల్లో ప్రతిపక్షాలపై కక్షపూరిత అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ తన వైఖరిని మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటమ్మ, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మమ్మ, గణ, రమణమ్మ, నాగలక్ష్మి, నాగమ్మ, గంగా, పోలక్క, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఇందులో భాగంగా దీక్షలు నల్లగుడ్డలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి, సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను వేడుకుని అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. కేవలం ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జగన్ తన వైఖరిని మార్చుకుని పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. వీరికి సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, విఎఐటిసి జిల్లా నాయకురాలు నాగవేణి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశన్న, నారాయణస్వామి, పిట్టు రంగారెడ్డి, జాఫర్, చంద్రబాబు, పిఎల్ లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, సర్పంచి వెంకట్ నారాయణమ్మ, బొగ్గు నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉరవకొండలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఇందులో భాగంగా టిడిపి నాయకులు మెడలకు ఉరి తాళ్లు బిగించుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు పెట్టి జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, దేశానికి దిక్సూచి లాంటి వ్యక్తిని జైల్లో పెట్టి వేధించడం మంచిది కాదన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగనమల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని సోదనపల్లి, పెద్దమట్లగొంది, సలకంచెరువు, కొరివిపల్లి, అలంకరాయునిపేట, పెద్ద జలాలపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టును వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, బండి పరుశురాం, బెస్త నారాయణస్వామి, డేరంగుల శంకరయ్య, నాగేశ్వరరెడ్డి, మహమ్మద్‌గౌస్, రంగస్వామి, దండు ప్రకాష్, సూర్యనారాయణ, శరత్‌బాబు, అట్టే రామాంజనేయులు, అట్టే శ్రీనివాసులు, దాసంగం నాగేంద్ర, కాశి, రంగారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా కాంతితో క్రాంతి... ధర్మ జ్యోతి కార్యక్రమంలో భాగంగా టిడిపి మాజీ మండల కన్వీనర్ చితంబరి దొర, మాజీ జడ్పిటిసి అమ్మలదిన్నె శాలిని తమ ఇంట్లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

గార్లదిన్నె : 'కాంతితో క్రాంతి' కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కల్లూరులో టిడిపి కార్యకర్తలు, నాయకులు కొవ్వొత్తులు, టార్చ్ లైట్, దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయచారి, మధు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా 'కాంతితో క్రాంతి.. ధర్మ జ్యోతి' కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామలింగయ్యపల్లి గ్రామంలో టిడిపి నాయకులు లైట్లు ఆర్పి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవికుమార్‌నాయుడు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురంలో జలదీక్ష చేస్తున్న టిడిపి నాయకులు